# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

## గృహ సవరణ

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

### మాఫీ లభ్యత

కాంప్రహెన్సివ్ డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ
డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ అడల్ట్ డే (DDAD) మాఫీ
ఫ్యామిలీ సపోర్ట్ మాఫీ (FSW)

### సర్వీస్ నిర్వచనం

గృహ సవరణలు అనేవి, ఇంటిలో తిరగడాన్ని సులభం మరియు సురక్షితం చేయడానికి పాల్గొనే వ్యక్తి ప్రైవేట్ ఇంటికి చేసే మార్పులు.

### ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. గృహ సవరణలలో ఇవి ఉంటాయి:

1. రోజువారీ కార్యకలాపాలు పూర్తి చేయడం కోసం పాల్గొనేవారి సామర్థ్యాన్ని పెంచడానికి, ఎక్కువ స్వతంత్రతతో పని చేయడానికి, లేదా వారి ఇంటికి ప్రాప్యతను పొందడానికి అవసరమైన భౌతిక మార్పులను పాల్గొనేవారి ఇంటికి చేయడం; మరియు
2. పాల్గొనేవారి ప్రైవేట్ ఇంటి ప్రస్తుత చదరపు అడుగుల విస్తీర్ణంలో సవరణలు.

C. గృహ సవరణ అనేది హాబిలిటేటివ్ సర్వీస్ కాదు.

D. గృహ సవరణలలో ఈ క్రిందివి ఉంటాయి అయితే వీటికి మాత్రమే పరిమితం కాదు:

1. ర్యాంపులు;
2. యాక్సెస్ చేయగలిగిన బాత్‌టబ్ లేదా షవర్ వంటి బాత్‌రూమ్‌లో మార్పులు;
3. ద్వారాలను వెడల్పు చేయడం; లేదా
4. కొత్త లేదా అప్‌గ్రేడ్ చేసిన ఎలక్ట్రికల్ లేదా ప్లంబింగ్ వ్యవస్థలు.

E. గృహ సవరణలలో ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. సాధారణంగా వినియోగించే వాహనాలు మరియు వ్యక్తికి ప్రత్యక్షంగా వైద్య లేదా పరిష్కారాత్మక ప్రయోజనాలు కలుగని గృహ అనుకూలతలు లేదా మెరుగుదలలు సవరణలలో చేర్చబడవు. ఉదాహరణకు:

   a. ఇల్లు అంతటా పాడైన కార్పెట్‌ను మార్చడం;
   b. బహుళ బాత్‌రూమ్‌లకు ప్రాప్యత కల్పించడం; లేదా

c. ప్రధాన అంతస్తులో అన్నీ అవసరాలు తీరగలిగినప్పుడు ఇంటి ఎగువ లేదా దిగువ స్థాయికి ప్రాప్యత.

2. గృహ సవరణలను షేర్డ్ లివింగ్ లేదా ఆతిధ్య హోమ్‌లతో సహా, ప్రొవైడర్‌కు స్వంతమైన లేదా లీజుకు తీసుకున్న, నిర్వహిస్తున్న, లేదా నియంత్రిస్తున్న నివాసానికి చేయకూడదు.
3. సవరణలు, ఇంటిలోకి ప్రవేశాన్ని మెరుగుపరచడానికి లేదా వీల్‌చెయిర్‌కు అనుగుణంగా బాత్‌రూమ్‌ను అనుకూలించడానికి అవసరం అయితే తప్ప ఇంటి మొత్తం చదరపు అడుగుల విస్తీర్ణాన్ని పెంచకూడదు.
4. రెంటర్ బీమా లేదా గృహ యజమాని బీమా రుజువును అభ్యర్థించవచ్చు.
5. మెడిక్‌ఎయిడ్‌లో నమోదు చేసుకున్న నిపుణుడైన ప్రొవైడర్‌చే ఆన్-సైట్ మూల్యాంకనం DDDకి అవసరం కావచ్చు. ఈ మూల్యాంకనాన్ని ఎన్విరాన్మెంటల్ మాడిఫికేషన్ అసెస్మెంట్ క్రింద అందించబడుతుంది.
6. గృహ సవరణలు మెడిక్‌ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులతో ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ కాకూడదు. పాల్గొనేవారు ఈ సర్వీసును అభ్యర్థించడానికి ముందు, మెడిక్‌ఎయిడ్ గృహ సవరణకు చెల్లింపు చేస్తుందా అనే విషయాన్ని తెలుసుకోవాలి.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్‌ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్‌ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. గృహ సవరణలను DD ఏజెన్సీ ప్రొవైడర్, స్వతంత్ర ప్రొవైడర్, లేదా వెండర్ అందించవచ్చు.

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

   a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
   b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
   c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
   d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
   e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
   f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

2. DD స్వతంత్ర ప్రొవైడర్ మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న వెండర్ లేదా వ్యక్తి అయ్యి ఉండాలి మరియు పాల్గొనేవారిచే నియమించబడాలి.

   a. తమ ప్రొవైడర్‌ను నియమించుకునే మరియు పర్యవేక్షించే బాధ్యత పాల్గొనేవారిది.

3. వెండర్ అంటే మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న ఒక కంపెనీ లేదా ఏజెన్సీ, కానీ DD ప్రొవైడర్‌గా సర్టిఫై చేయబడనిది.

C. గృహ సవరణలు స్వీయ-నిర్దేశం కావచ్చు.

D. గృహ సవరణను పాల్గొనేవారి బంధువు అందించవచ్చు, అయితే ఈ వ్యక్తి పాల్గొనేవారికి చట్టపరంగా బాధ్యత వహించవలసిన వ్యక్తి లేదా సంరక్షకుడు కాకూడదు.

## రేట్లు

A. గృహసవరణను పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.
B. గృహ సవరణ జరిగిన ప్రతిసారీ రీయింబర్స్ చేయబడుతుంది.
C. వెండర్ సాధారణ ప్రజల నుండి వసూలు చేసే దానికంటే ఎక్కువ ఛార్జ్ చేయకూడదు. విద్యార్థులు లేదా సీనియర్ సిటిజన్ వంటి నిర్దిష్ట వ్యక్తుల సమూహానికి రాయితీని అందించే వెండర్, ఆ సమూహంలోని పాల్గొనేవారికి అదే రాయితీని అందించాలి.
D. గృహ సవరణకు ఐదు సంవత్సరాల వ్యవధి కోసం $10,000 క్యాప్ ఉంటుంది.

1. పాల్గొనేవారు తీవ్రమైన ఆరోగ్య సమస్య లేదా భద్రత అవసరం కోసం బడ్జెట్ క్యాప్‌కు మించి నిధుల కోసం అభ్యర్థించవచ్చు.
2. అందుబాటులో ఉన్న నిధుల ఆధారంగా DDD ఆమోదిస్తుంది.

E. రవాణా ఖర్చు చేర్చబడదు.